రోడ్డు భద్రత నియమాలపై అవగాహన


సూర్యాపేటటౌన్ : వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ


నూతనకల్ : రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

సూర్యాపేటటౌన్ : మద్యం సేవించి వాహనాలు నడపొద్దని సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవల్లో భాగంగా జిల్లా కేంద్రంలో గురువారం వాహనదారులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ మాట్లాడారు. ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్‌శాఖ అనేక చర్యలు చేపడుతుందని తెలిపారు. మైనర్లకు తల్లిదండ్రులు ద్విచక్ర వాహనాలు ఇచ్చి రోడ్లపైకి పంపిస్తే భారీ జరిమానా తప్పదని హెచ్చరించారు. మద్యం సేవించిన కేసులు పునరావృతం అయితే వాహనాలను సీజ్ చేస్తామని అన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించి ప్రమాదాలను నివారించాలని ఎస్ఐ మహేంద్రనాథ్ అన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా గురువారం మండల కేంద్రంలో రోడ్డు భద్రతా నియమాలపై వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు నడిపే వారు సీట్ బెల్టు వాడాలని, అతివేగంగా వాహనాలు నడపొద్దని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.


నాగారంలో రోడ్డు భద్రత నియమాలపై డ్రైవర్లకు, ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ ఐలయ్య

నాగారం : వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ఎస్ఐ ఎం.ఐలయ్య అన్నారు. జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా గురువారం మండల కేంద్రంలోని సూర్యాపేట–జనగామ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజలకు, వాహనదారులకు అవగాహన కల్పించారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, వాహనం రిజిస్ట్రేషన్ కాగితాలు కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ


ఆర్‌వీఎస్‌పీ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్

సూర్యాపేటటౌన్ : తెలంగాణ రాష్ట్రీయ విద్యార్థి సేన పరిషత్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం కలెక్టరేట్‌లో కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. యువత చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించాలని అన్నారు. భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌వీఎస్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు బంటు సందీప్, సలహాదారులు గుండు లక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్షుడు చామకూరి మహేందర్, జిల్లా వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ లావురి వాసు, సిలోజు గౌతమ్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యలపై పోరాటం ఉధృతం చేస్తాం


పోస్టర్ ఆవిష్కరిస్తున్న మల్లు లక్ష్మి, నాయకులు

భానుపురి : రాష్ట్రంలో ప్రజా సమస్యలపై పోరాటాలు ఉధృతం చేయడానికి ఈనెల 25వ తేదీ నుంచి 28వ తేదీ వరకు సంగారెడ్డిలో జరగనున్న సీపీఎం తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభల్లో ఉద్యమ కార్యాచరణ రూపొందించనున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి తెలిపారు. గురువారం సూర్యాపేట పట్టణంలోని పార్టీ కార్యాలయంలో రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాలుగు రోజులపాటు సంగారెడ్డిలో జరగనున్న సీపీఎం రాష్ట్ర మహాసభల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి ఉద్యమాలు రూపొందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి, కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, ములకలపల్లి రాములు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు మేకనబోయిన శేఖర్, ఎల్గూరి గోవింద్, మద్దెల జ్యోతి కొప్పుల రజిత, చినపంగి నరసయ్య, సైదమ్మ, సాయికుమార్, నాగమణి మేరెడ్డి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

జైపాల్‌రెడ్డికి నివాళి

నాగారం : కేంద్ర మాజీ మంత్రి, మాజీ ఎంపీ సూదిని జైపాల్‌రెడ్డి జయంతి వేడుకలను గురువారం శాంతినగర్ గ్రామంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జైపాల్‌రెడ్డి చిత్రపటానికి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షేక్.వలీ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. జైపాల్‌రెడ్డి ఎమ్మెల్యేగా, లోక్‌సభ, రాజ్యసభ ఎంపీగా, మంత్రిగా, ఉత్తమ పార్లమెంటేరియన్‌గా ప్రజలకు ఎన్నో సేవలు అందించారని గుర్తుచేశారు. జైపాల్‌రెడ్డి నైతిక విలువలకు కట్టుబడిన వ్యక్తి అని అన్నారు. కార్యక్రమంలో అక్బర్‌పాషా, సురేష్, సందీప్, ఫరీద్, అబ్దుల్, అక్బర్, పెంటు, సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

కందులను కొనుగోలు చేయాలి


మార్కెట్ యార్డులో అధికారులతో మాట్లాడుతున్న రఘునందన్‌రెడ్డి

తిరుమలగిరి : తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో కందుల కొనుగోళ్లను వెంటనే ప్రారంభించాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సంకెపల్లి రఘునందన్‌రెడ్డి కోరారు. గురువారం తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతులు, అధికారులతో మాట్లాడారు. కొనుగోలు కేంద్రం ప్రారంభించి నెల రోజులు దాటినా కొనుగోళ్లు చేయక పోవడంతో రైతులు నష్టపోతున్నారని అన్నారు. అలాగే వరి ధాన్యానికి రూ.500 బోనస్‌ను వెంటనే రైతుల ఖాతాల్లో వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంకెపల్లి నరోత్తమ్‌రెడ్డి, ఎండీ.షకీల్ పాషా, సురేందర్, ఖాసీమ్, యాకూబ్ నాయక్, రమేష్, మధు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిక


బీజేపీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న మీలా కిష్టయ్య

అర్వపల్లి : మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన ఎస్‌ఎంసీ మాజీ చైర్మన్, బీఆర్‌ఎస్ నాయకుడు బూర్గుల రాంబాబు గురువారం బీజేపీ జిల్లా నాయకుడు మీలా కిష్టయ్య, మాజీ ఎంపీపీ చంద్రకళ సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి బింగి రవి, నూకల గురువయ్య, శ్రీకాంత్, మద్దెపురి శరత్, కిషోర్, సుధీర్, బింగి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాపురంను మండలంగా ప్రకటించాలి

అర్వపల్లి : మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంను నూతన మండలంగా ప్రకటించాలని తిమ్మాపురం మండల సాధన కమిటీ సభ్యులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం గ్రామంలో మండల సాధన కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. కోమటిపల్లి, సూర్యానాయక్‌తండా, కొమ్మాల, లోయపల్లి, కోడూరు, అడివెంల, కుంచమర్తి, సూర్యాపేట మండలం సోలిపేట, రామచంద్రపురం, రత్నపురం, రామారం, రాజానాయక్‌తండా, ఆత్మకూర్(ఎస్) మండలం కందగట్ల, మంగలితండాలను తిమ్మాపురం మండలంలో చేర్చుతూ కొత్తగా మండలాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ విషయమై త్వరలో కార్యాచరణ చేపట్టనున్నట్లు ప్రకటించారు.

రూ.లక్ష విరాళం

కోదాడరూరల్ : కోదాడ మండలం అశోక్‌నగర్‌లోని శనగల రాధాకృష్ణ దివ్యాంగుల అనాథ ఆశ్రమానికి పట్టణానికి చెందిన వీరేపల్లి వెంకట సుబ్బారావు తన సతీమణి రుక్మిణమ్మ జ్ఞాపకార్థం గురువారం నిర్వాహకులకు రూ.లక్ష విరాళం అందజేశారు. ఈ సందర్భంగా వెంకట సుబ్బారావు మాట్లాడుతూ.. మానసిక దివ్యాంగులను చేరదీసి వారికి ఆశ్రయం కల్పించడం గొప్ప విషయమని అన్నారు.

కృష్ణయ్యగౌడ్ మృతి కాంగ్రెస్‌కు తీరని లోటు


నివాళులర్పిస్తున్న సర్వోత్తమ్‌రెడ్డి

పెన్‌పహాడ్ : గాజుమల్కాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మామిడి వెంకన్నగౌడ్ తండ్రి చీదెళ్ల పీఏసీఎస్ డైరెక్టర్ మామిడి కృష్ణయ్యగౌడ్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి అన్నారు. గురువారం కృష్ణయ్యగౌడ్ మృతదేహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తూముల భుజంగరావు, పార్టీ మండల అధ్యక్షుడు తూముల సురేష్‌రావు, మాజీ జెడ్పీటీసీ పిన్నాని కోటేశ్వర్‌రావు, భూక్య శివనాయక్, బండి రామకృష్ణారెడ్డి, అనిరెడ్డి వెంకట్‌రెడ్డి, నాతాల వెంకట్‌రెడ్డి, అడ్డి కేశవులు, శ్రీరాములు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు ప్రదానం


తుంగతుర్తిలో మహిళలకు బహుమతులను ప్రదానం చేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్


తిరుమలగిరి : బహుమతులు అందజేస్తున్న ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ శ్రీకాంత్‌రాజ్

తుంగతుర్తి : మహిళల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి ముగ్గుల పోటీలు ఎంతో దోహదపడుతాయని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. సంక్రాంతి పండగ సందర్భంగా మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహిళలకు నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి గురువారం చీరలు, బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ముగ్గుల పోటీలు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న సంస్కృతి, సంప్రదాయాలను చాటేందుకు ఎంతో దోహదపడుతాయన్నారు. మహిళలు ధైర్యంగా ముందుకు సాగుతూ అనుకున్న లక్ష్యాలను సాధించాలని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రజాపాలనలో త్వరలో ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు వస్తాయని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తుంగతుర్తి గడ్డపై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. అనంతరం తుంగతుర్తిలోని గ్రామ పంచాయతీ భవనానికి స్థలాన్ని పరిశీలించి, గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉన్న రికార్డులను తనిఖీ చేశారు. రికార్డుల నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో పంచాయతీ కార్యదర్శిపై ఆగ్రహం వ్యక్తం చేసి కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్‌కు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, ఉప్పుల రాంబాబు, ఎల్సోజు నరేష్, దాయం ఝాన్సీరాజిరెడ్డి, దాసరి శ్రీను, కాసర్ల గణేష్, కొమ్ము జోహార్, పొన్నాల సృజన్, కటకం వెంకటేశ్వర్లు, మిట్టగడుపుల అనుక్, రమేష్, కలకోట్ల మల్లేష్, రంజిత్, నాగరాజు, బొంకూరి జలంధర్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని తిరుమలగిరి మండలం ఖోక్యానాయక్ తండాలో కేఎస్‌టీ బంజారా రాయల్స్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి ఆటల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణిశ్రీకాంత్‌రాజ్ గురువారం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా వాటర్‌షెడ్ పనులు

- పీఎంకేఎస్‌వై ద్వారా నిధులు
- జాజిరెడ్డిగూడెం మండలంలోని ఏడు గ్రామాలు ఎంపిక
- భూగర్భ జలాలు పెంచడానికి ప్రాధాన్యం


తిమ్మాపురంలో నిర్మించిన ఊటకుంట


కుంటకు ఏర్పాటు చేసిన అలుగు నిర్మాణం

అర్వపల్లి : ప్రధానమంత్రి కృషి సించాయ్ యోజన ద్వారా గ్రామాల్లో వివిధ పనులు చేపడుతున్నారు. ముఖ్యంగా భూగర్భ జలాల పెంపు కోసం ఊటకుంటలు, చెక్‌డ్యాంలు, రాతి కట్టడాలు, ఫారం పాండ్స్, చెక్‌వాల్స్ నిర్మాణాలు చేపడుతున్నారు. అలాగే ఈ నిధులతో గ్రామాల్లో మహిళా సంఘాల అభివృద్ధికి స్వయం ఉపాధికోసం సెర్ప్ ద్వారా రుణాలు కూడా ఇస్తున్నారు. జాజిరెడ్డిగూడెం మండలంలో ఈ పథకం ద్వారా 7 గ్రామాలను ఎంపిక చేసి ఆయా గ్రామాల్లో పనులు చేపడుతున్నారు. ఇందుకోసం పీఎంకేఎస్‌వై ద్వారా రూ.4.50కోట్లు కేటాయించారు. ఈ నిధులతో 5ఏళ్ల పాటు ఆయా గ్రామాలను అభివృద్ధి చేయనున్నారు. 2022లో ఈ పథకం మంజూరు కాగా గత రెండేళ్ల నుంచి పనులు చేపడుతున్నారు. 2027తో ఈ పథకం పూర్తవుతుంది.

10 ఊట కుంటల నిర్మాణం..

జాజిరెడ్డిగూడెం మండలంలో పీఎంకేఎస్‌వై ద్వారా కాసర్లపహాడ్, కోడూరు, కొమ్మాల, లోయపల్లి, అడివెంల, తిమ్మాపురం, సూర్యనాయక్‌తండా గ్రామాలను ఎంపిక చేశారు. ఈ ఏడు గ్రామాల్లో రైతులకు ప్రయోజనకరమైన పనులతోపాటు వివిధ అభివృద్ధి పనులు, మహిళా సంఘాలకు రుణాలు ఇవ్వడం చేపడుతున్నారు. ఇప్పటికే ఆయా గ్రామాల్లో 10 ఊట కుంటలను నిర్మించారు. ఈ ఊటకుంటల ద్వారా భూగర్భ జలాలను పెంచడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. అంతేకాకుండా ఈ నిధులతో అడివెంల, కోడూరు, కాసర్లపహాడ్ గ్రామాల్లో బస్‌షెల్టర్ల నిర్మాణాలు జరుగుతున్నాయి. ఒక్కో బస్‌షెల్టర్‌ను సుమారు రూ.3.50లక్షలతో నిర్మిస్తున్నారు. అలాగే ఎంపిక చేసిన గ్రామాల్లో నిరుద్యోగులకు ఉపాధి కల్పించడం కోసం టెంట్‌హౌస్‌ల ఏర్పాటు కూడా జరగనుంది. ఇప్పటికే వాటర్‌షెడ్ నిధులతో సెర్ప్ ద్వారా ఆయా గ్రామాల్లో మహిళలకు స్వయంఉపాధి కోసం రూ.1.30కోట్ల రుణాలను అందించారు.

కోడూరులో పనులు జరుగుతున్నాయి



“ కోడూరు గ్రామంలో పీఎంకేఎస్‌వై ద్వారా ఊటకుంట నిర్మాణం చేపట్టారు. మహిళలకు రుణాలు ఇస్తున్నారు. అలాగే ఇంకా కొన్ని పనులు మొదలు కావాల్సి ఉంది. బస్‌షెల్టర్ కూడా మంజూరైంది.

– గుయ్యని బాబు, మాజీ సర్పంచ్, కోడూరు

పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



“ జాజిరెడ్డిగూడెం మండలంలో పీఎంకేఎస్‌వై ద్వారా ఏడు గ్రామాలను ఎంపిక చేసి పనులు చేపడుతున్నాం. ముఖ్యంగా ఊటకుంటల నిర్మాణం, మూడు గ్రామాల్లో బస్‌షెల్టర్ల ఏర్పాటు జరుగుతోంది. అలాగే వాటర్‌షెడ్ నిధులతో సెర్ప్ ద్వారా మహిళా సంఘాలకు రుణాలు ఇస్తున్నాం. త్వరలో గ్రామాల్లో టెంట్‌హౌస్‌ల ఏర్పాటు కూడా జరగనుంది. ఈ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.

– ధరావత్ రవీందర్, వాటర్‌షెడ్ ఇన్‌చార్జ్

ఎస్సారెస్పీ కాలువలో రైతుల నిరసన


ఎర్రపహాడ్‌లో ఎస్సారెస్పీ కాల్వలో కూర్చుని నిరసన తెలుపుతున్న రైతులు

నూతనకల్ : కాంగ్రెస్ పార్టీ రైతులను మోసం చేసిందని బీఆర్‌ఎస్ మండల నాయకుడు, మాజీ ఎంపీటీసీ గాడ్దుల లింగరాజు అన్నారు. గురువారం మండల పరిధిలోని ఎర్రపహాడ్ క్రాస్ రోడ్డు వద్ద శ్రీరాంసాగర్ రెండో దశ పరిధిలోని 69డీబీఎం ప్రధాన కాల్వలో రైతులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచినప్పటికీ ఎస్సారెస్పీ కాల్వల్లో నీరు పారిన చరిత్ర లేదని ఆయన ఆరోపించారు. గత ప్రభుత్వంలో నిరంతరం కాల్వలకు నీటిని సరఫరా చేయడం వల్ల రైతులు పంటలు పండించుకున్నారని తెలిపారు. ప్రస్తుతం నీటి సరఫరా లేకపోవడంతో సాగు భూములు బీడు భూములుగా మారాయని అన్నారు. సమస్యలను స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రైతులకు సాగునీరు అందించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. లేనిపక్షంలో రైతులు ఉద్యమ బాట పట్టనున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో ఇరుగు అంజయ్య, నారాయణ, అనిల్, లింగయ్య, రామస్వామి, మల్లయ్య, వెంకన్న, భిక్షం, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి


నూతనకల్ : ఎర్రపహాడ్ క్రాస్ రోడ్డులో సర్వేను పరిశీలిస్తున్న అధికారులు


ఆత్మకూర్ (ఎస్) : కందగట్లలో భూములను పరిశీలిస్తున్న అధికారులు

పెన్‌పహాడ్ : సర్వేను సంబంధిత అధికారులు పకడ్బందీగా చేపట్టాలని మండల ప్రత్యేక అధికారి ప్రసాద్ అన్నారు. గురువారం మండల పరిధిలోని అనంతారం, అనాజీపురం, మహ్మదాపురం గ్రామాల్లో సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా వ్యవసాయ యోగ్యం కాని భూములను గుర్తించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ లాలు, ఆర్ఐ రంజిత్‌రెడ్డి, మండల వ్యవసాయ అధికారి అనిల్‌కుమార్, సర్వేయర్ ప్రసాద్, ఏఈఓ శ్రావణి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : ప్రభుత్వ పథకాల అమలు కోసం నిర్వహిస్తున్న సర్వేను సంబంధిత అధికారులు సమర్థంగా చేపట్టాలని మండల ప్రత్యేక అధికారి బాలు అన్నారు. గురువారం మండల కేంద్రంలో సర్వేను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎం.శ్రీనివాసరావు, ఎంపీడీఓ సునీత, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : మండలంలో సాగుకు యోగ్యంగా లేని భూములను గుర్తించాలని సూర్యాపేట ఆర్డీఓ వేణుమాధవరావు అన్నారు. గురువారం మండల పరిధిలోని కందగట్లలో సాగుకు అనువుగా లేని భూములను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దారు హరిశ్చంద్రప్రసాద్, మండల వ్యవసాయ అధికారి దివ్య, ఆర్ఐ ప్రదీప్ రెడ్డి, సర్వేయర్ శ్రీనివాస్, ఏఈఓ శివకుమార్ పాల్గొన్నారు.

అర్వపల్లి : మండల వ్యాప్తంగా ప్రత్యేక టీంల సర్వే గురువారం మొదలైంది. కాసర్లపహాడ్, పర్సాయపల్లి గ్రామాల్లో రైతు భరోసాతో పాటు మరో మూడు పథకాల సర్వేను తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు పరిశీలించారు. అర్హులను ఆయా పథకాలకు ఎంపిక చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఎస్ఓ సైదిరెడ్డి, ఏఈఓ శోభారాణి, సరిత, మల్లేశ్వరి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

చివ్వెంల : సాగు చేయని భూముల సర్వేను పకడ్బందీగా చేపట్టాలని సూర్యాపేట ఆర్డీఓ వేణుమాధవ్ అన్నారు. గురువారం చివ్వెంల, ఐలాపురం గ్రామాల్లో నిర్వహిస్తున్న సర్వేను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ క్రిష్ణయ్య, ఏఓ వెంకటేశ్వర్లు, ఏఈఓలు తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : రామచంద్రపురం, కుంటపల్లి, జి.కొత్తపల్లి గ్రామాల్లో గురువారం రైతు భరోసా సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా రామచంద్రపురంలో నిర్వహించిన సర్వేలో తహసీల్దార్ అమీన్‌సింగ్ పాల్గొని సాగుకు యోగ్యంగా లేని భూముల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏఈఓ మనోహర్, సిబ్బంది ఉపేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉబ్బని రఘుపతి, వీరన్న పాల్గొన్నారు.


అర్వపల్లి : కాసర్లపహాడ్‌లో..


చివ్వెంల : భూముల సర్వే చేస్తున్న అధికారులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


ఆత్మకూరులో సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

ఆత్మకూర్(ఎస్) : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2002–03 సంవత్సరం పదోతరగతి బ్యాచ్ పూర్వవిద్యార్థులు గురువారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని సంతోషం వ్యక్తం చేశారు. తమకు విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిలుముల రాంరెడ్డి, శ్రవణ్ కుమార్, ధరావత్ శంకర్, సోమేశ్వరరావు, కాసర్ల వీరారెడ్డి, తంగెళ్ల వీరారెడ్డి, దాసరి మల్సూర్, చిత్తలూరు వెంకన్న, చల్ల శ్రీనివాసరెడ్డి, బట్టిపెల్లి వెంకన్న, గొట్టిముక్కుల నవీన్‌రెడ్డి, బండమీద ఎల్లయ్య, కృష్ణ, యాతాకుల పరమేష్ పాల్గొన్నారు.

చిన్నారుల్లో పోషకాహార లోపం గుర్తించాలి


చిన్నారుల ఎత్తును పరిశీలిస్తున్న ఏసీడీపీఓ

నూతనకల్ : అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారుల్లో పోషకాహార లోపాలను గుర్తించాలని ఏసీడీపీఓ కిరణ్మయి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు పట్టిక, చిన్నారుల పెరుగుదల, పౌష్టికహారాన్ని పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న పౌష్టికాహారాన్ని ప్రతి చిన్నారికి అందించడంతోపాటు ప్రతి నెలా వారి పెరుగుదలను పరిశీలించాలని అంగన్‌వాడీ కార్యకర్తలకు సూచించారు. సరైన పెరుగుదల లేని చిన్నారులను గుర్తించి వారికి వైద్య పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ప్రతి శుక్రవారం ఎల్లో డే పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మంజులత, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహన సదస్సు



మాట్లాడుతున్న తహసీల్దార్ హరిప్రసాద్

తిరుమలగిరి : తిరుమలగిరి మండల పరిషత్ కార్యాలయంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు జారీ తదితర అంశాలపై గురువారం మండల అధికారులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ హరిప్రసాద్ మాట్లాడారు. సర్వే గురించి మండలంలో మూడు ప్రత్యేక టీమ్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ నెల 16వ తేదీ నుంచి 20వ తేదీ వరకు సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కె.నర్సింగరావు, డిప్యూటీ తహసీల్దార్ ఎస్‌కే.జాన్‌మహ్మద్, ఎంపీడీఓ లాజరస్, తిరుమలగిరి మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అదనపు తరగతి గదుల నిర్మాణం

అర్వపల్లి : అర్వపల్లిలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో పీఎంశ్రీ పథకం కింద చేపట్టిన అదనపు తరగతి గదుల నిర్మాణ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఈ పథకంలో రూ. 27లక్షలతో పాఠశాల ఆవరణలో 2 అదనపు తరగతి గదులను నిర్మిస్తున్నారు. ప్రస్తుతం వీటి పనులు పిల్లర్ల దశ వరకు పూర్తయ్యాయి. ఈ గదుల నిర్మాణం పూర్తయితే విద్యార్థులకు మరింత సౌకర్యంగా ఉంటుందని ప్రధానోపాధ్యాయురాలు ఎం. విజయలక్ష్మి తెలిపారు.


నిర్మాణంలో ఉన్న అదనపు తరగతి గదులు

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

నడిగూడెం : సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైమ్ డీఎస్పీ శ్రీనివాసరావు అన్నారు. గురువారం మండలంలోని వల్లాపురంలో ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సైబర్, క్రిప్టో కాయిన్, ట్రేడింగ్ మోసాలకు గురికావద్దన్నారు. బ్యాంకు ఖాతా, ఏటీఎం కార్డు, ఓటీపీ వివరాలు ఇతరులకు చెప్పవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మునగాల సీఐ రామకృష్ణారెడ్డి, సైబర్ క్రైమ్ సీఐ లక్ష్మీనారాయణరెడ్డి, ఎస్ఐ జి.అజయ్‌కుమార్, కానిస్టేబుల్ మహేష్, పాల్గొన్నారు.

గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలి

నూతనకల్ : సర్వే అనంతరం ప్రభుత్వ పథకాల లబ్ధిదాల ఎంపిక కోసం నిర్వహించే గ్రామసభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ సునీత కోరారు. గురువారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లపై వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన సర్వే అనంతరం ఈ నెల 21 నుంచి 24 వరకు గ్రామసభలు ఉంటాయని పేర్కొన్నారు. గ్రామసభల్లో అర్హుల జాబితాను ఎంపిక చేసి ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు తెలిపారు.

తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం కళాజాత


అవగాహన కల్పిస్తున్న కళాజాత సభ్యులు

నాగారం : వర్ధమానుకోట గ్రామంలో సాంస్కృతిక సారథి కళాకారులు గురువారం ప్రభుత్వ సంక్షేమ పథకాలపై, రోడ్డు ప్రమాదాల నివారణపై, గంజాయి, డ్రగ్స్ నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక సారథి టీం లీడర్ ఈర్ల సైదులు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు సద్విని యోగం చేసుకోవాలన్నారు. ప్రజలు తప్పనిసరిగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని అన్నారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు కృషి చేయాలన్నారు. అనంతరం కళాబృందం సభ్యులు తమ ఆట, పాటల ద్వారా ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై వివరించారు. కార్యక్రమంలో కళా కారులు గడ్డం ఉదయ్, వెన్నెల నాగరాజు, పాలకుర్తి శ్రీకాంత్, మాగి శంకర్, పాక ఉపేందర్, మేడిపల్లి వేణు, మద్దిరాల మంజుల, సిరిపంగి రాధ, నెమ్మాది స్రవంతి, మల్లెపాక శిరీష, గ్రామస్తులు పాల్గొన్నారు.